ఆమె కళ్లు చూశావు ! బురకావలల్లోంచి ఎలా మెఱసిపోయాయో!" తుంజ—తనలో, "నాకళ్ళ కాంతినలా మెచ్చుకున్న వాడెవడైనా ఉన్నాడా యీ లోకంలో ?—" మెడ నరాలు కనబడేలా విట్టు విట్టూర్చింది.

.... .... .... .... ....

## అది ఏమంత అపాయం?

" ఎగిరిపోయిన రేకు ఏకాడ పడ్డాదో !
తొలగిపోయిన పయట ఏడాడ నున్నాదో !"
తెలిసికోలేవంత బలిసిపోయెను గాలి ;
కలిసిపోయెను మబ్బు; కురిసికొట్టెను వాన ;

రాత్రి ఎనిమిది గంటలకు ప్రారంభించి, పదీ పదిన్నర దాకా ధారాపాతం ! హోరుగాలి ! మాఱునోరు వినబడదు, వేఱు తీరు కనబడదు—చీకటి కాబట్టి సరిపోయింది కాని, లేకుంటే ఎన్ని ఇండ్లు ; ఎంతమంది మనుష్యులు దిగంబరంగా కనబడిపోయి యుండేవారో ? ఎగిరిన రేకు "ఫాదిరి" గుడిదే అయినప్పుడు, తొలగిన పయట అంతఃపురపు స్త్రీదే అయినప్పుడు మఱి సర్వసామాన్యపు గుడిసెకప్పుల మాటా, ఉర్విమీద పట్టు లేని పేదవారల మాటా, ఏమని చెప్పేది ?

ఎప్పుడైతే పెద్ద వర్షం కురుస్తుందో, ఆ పట్నపు రస్తాలన్నీ నీళ్ళ మయమైపోయి చిన్నచిన్న ద్వీపాల్లాగు కంకర గుట్టలుపైకి తొంగిచూస్తూ ఉంటాయి. ఆ కంకరగుట్టలసలు రస్తా బాగు నిమిత్తం, రహదారీని మెఱకచేసే నిమిత్తం, పొయ్యబడినవే కాని, కలకాలంనుంచి కదపనివీ; మెదపనివీని ;

కాల పరిపక్వ మెప్పుడో కంట్రాక్టర్ మీద హాములు చూపే ఉద్యోగస్థుడా దారిని కారుమీద వెళ్ళేదెప్పుడో? అసలా గుట్టల్ని ఆ పట్నంలో కదపనే కదపరేమో? దీపాలుంటే కొంతవరకు నీరూ, నీటిమధ్య ఆ కంకర గుట్టలూ పోల్చడానికి వీలుండేదేమో కాని నాటిరేత్రి ఆ ప్రళయానికి ప్రథ లుడిగి విద్యుత్తు దివిటీలు విరమింపుగన్నాయి ఎక్కడో చెడి! సర్వే సర్వత్రా జములమా వాన్యగా వుంది!

అయినప్పటికీ రెండు పెద్ద కళ్లూ రెండు చిన్న కళ్లూ ఒకానొక కంకరగుట్ట శిఖరాన్ని ఆశ్రయించుకుని తేజోగోళాల్లా విరాజిల్లినట్లు మన మూహించుకోవచ్చును ఊహించవచ్చును. అది ఎందుకు వ్రాస్తూ ఉన్నానంటే, ఎవ్వరూ ఆవ్యక్తుల్ని ఆచీకటిరేత్రి చూచి యుండడానికి వీల్లేని పరిస్థితి కాబట్టి. వీధుల్లోని వాన్నీరు క్రమక్రమేపి తగ్గినకొద్దీ, ఆ కంకరగుట్ట శిఖరమ్మీది వ్యక్తి ద్వయానికి కొంత కొంత పొడిజాగా ఆ గుట్టయొక్క పార్శ్వ లంట, తాకుడుకు తగిలి, ఒక్క వ్యక్తిమాత్రం తల ఎగువుకు మోపుకొని కాళ్లు దిగువుకుసాచుకుని వెల్లకితలా మేఘాల అల్లిబిల్లి ఆకాశం క్రింద పండుకోవడానికి వలను గొలిపింది. ఆ పండుకో గలిగిన వ్యక్తి మాతృస్వరూపిణి! రెండో వ్యక్తి ఆమె పసి కందు—మొగ పిల్ల—డప్పుడప్పుడే ప్రాకప్రారంభిస్తూ ఉన్న వాడు. పసికూన ఆమె రొమ్ము ఆశ్రయించుకుని స్తన్యపానం గావిస్తూ అలా మ్రాగన్ను గన్నాడు తల్లియొక్క వెచ్చని వొంటి నంటి పెట్టుకొని. తల్లికన్ను తన కెప్పుడు నిదురపట్టిందీ ఏలా నిదురపట్టిందీ తెలియనేరనంత ఆదమఱపుగా తన బిడ్డకు పాలిచ్చుకుంటూనే వొళ్ళు ఏమఱి నిదరపోయింది.

తెల్లారి సూర్యోదయం ద్విగుణీకృతంగా శోభిస్తూ తూర్పు రేకల్ని రేకెత్తించి, తక్కిన జగత్తును అదో ప్రశాంతంగా మేలుకొల్పింది. ఆ యిద్దరూ అలా నిదరమత్తుచే, మైకం కప్పి వట్టు, రస్తా ప్రక్కన కంకర గుట్టమీద ఇంకా పండుకునే యున్నారు.

రస్తానే వెడుతూవున్న నాటి మొదటి బాటసారి "లేస్తారా వీళ్ళు, మరి లేవనే లేవరా?" అని చూస్తూ వుండగా చిన్న బుడుతడు అట్టే లేచి ఒక్క ప్రాకు ప్రాకి, తల్లి తొమ్ములమీద తన చిట్టి చేతుల్తో తభీమని మోది పాలు తాగుతూ, పాలు పుక్కిలింతబట్టే పెదవులంట వదుల్తూ నవ్వసాగాడు. తల్లి ఎదో, కలలోని చిరునవ్వులా, నవ్వుతూ మేలు కొంచింది.

వెంటనే ముద్దొచ్చి ఆ బిడ్డణ్ణి బాటసారి అట్టే ఎత్తు కొన్నాడు. బాటసారి తొడుక్కొన్న తెల్లని మెత్తని చొక్కా నెత్తురైంది. పరిశీలింపగా పసికందు మోకాళ్ళు రెండూ కంకర మీద పాకిన కారణంచేత కొట్టుకుపోయి పుండ్లయి నెత్తురు చిమ్ముతూన్నట్లు తట్టింది.

"ఈ నెత్తురు వల్లు చూచావుటే అమ్మీ!" అన్నాడు విదానంగా ఆ పరస్త్రీ వంక చూస్తూ బాటసారి. పరస్త్రీ బాలారుణ సూర్యభగవానునికి భక్తితో తొలి నమస్కారం పెట్టుకుంటూ, బాటసారిని విపీ వినసట్టు తన కృతజ్ఞత నిలా వెలి బుచ్చుతూ వుంది.

"గాయం వాడి కంకర కలిగించినప్పటికిన్నీ, నీ తొలి చూపులో గాయపునెత్తురు తెల్లని మెత్తని చొక్కాచే తుడువ బడింది! అందుకు నా కృతజ్ఞత అందుకో! నా పసికందు

కృతజ్ఞత అందుకో!" అంటూ ఆమె అందుకుంది బాటసారి చేతుల్లో నుంచి తన ముద్దుల బిడ్డని—"రాత్రి తుపాను ముందు అది ఏమంత అపాయం? ఏమంత అపాయం?" అన్నట్టు.

.... .... .... .... ....

## మదరాసులో "ఆనెస్టి"

స్థానిక్ "జనంగళ్" ట్రాముల్లో స్త్రీలకు చోటియ్యడంలో, బల్లబస్కీలు తియ్యలేక, ఎక్కినదగ్గర్నుంచి దిగేదాకా అదే నిల బడ్డం నిలబడ్డం అలవాటు చేసుకున్నారు; కాని పైనుంచివచ్చిన "ఫ్లోటింగు పాప్యులేషన్" వాళ్లు-వాళ్ళల్లోను యువకులు—కొత్త కొత్తగా కాడికి మప్పబడే గిత్తరాయళ్లు—కూర్చుంటూ లేస్తూ, కూర్చుంటూ లేస్తూ ఎదో "లేడీ" నుండి "థాంక్సు" అందు కుంటూ కనువిందుగొలుపక మానరు—వెళ్ళిచూడండి వొక్కపారి మదరాసు!

"మిథిలాధినాద్" అలాంటి కొత్తగిత్తల్లో చేరేవాడై ట్రామెక్కడం తటస్థించింది ఆనాడు. ఎక్కి అందుకున్న మొక్కులకు లెక్కలేదు.—అయితే పారిస్‌కార్నర్ ఆ ప్రాం తాన్ని కూర్చోగలిగాడు, తన ప్రక్కనే "సీటు" కూడా ఒక చిన్నదానికి "సువిశాల మిదంవిశ్వం" అన్నట్టు చూపించ గలిగాడు! ఎప్పుడైతే ఆమె — ఆ చిన్నది — అతనిప్రక్క కూర్చున్నదో, ఇతడు-ఈ మిథిలాధినాద్ నామధేయ మహా శయుడు, తన కోటుజేబులోంచి జేబురుమాలు, చెమటతుడుచుకో తీసికోవాలని లోపలివ్యూహం,—అసలు చేసినపని—పంట్లం జేబులో చెయిపెట్టుకు—తెలిసికోకుండా—"మనీపర్సు" పైకిపడేసి వూరు కున్నాడు; పడేసి ఆనడానికి వీల్లేదు. అది అతనిచేష్ట కానేకాదు;